జయరాంరెడ్డికి నివాళి



జయరాంరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, హేమలత

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు జయరాంరెడ్డి సేవలు మరువలేనివని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొనియాడారు. జయరాంరెడ్డి జయంతి బుధవారం రాంనగర్ మీసేవ కేంద్రం వద్ద జరిగింది. ఈ సందర్భంగా జయరాంరెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం మహిళలకు అల్పాహార పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హేమలత జయరాంరెడ్డి, బల్లా శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, నేత శ్రీనివాస్, జల్లా భిక్షపతి, మేడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

టీఓఏఓసీ సభ్యుడిగా రాగ సందేశ్



నియామకపత్రం అందుకుంటున్న రాగ సందేశ్

ముషీరాబాద్: తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ ఆర్బిట్రేషన్ కమిటీ (టీఓఏఓసీ) సభ్యుడిగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది రాగ సందేశ్ నియమితులయ్యారు. మంగళవారం ఆయన నియామకాన్ని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రాగ సందేశ్ మాట్లాడుతూ.... క్రీడా రంగంలో ఏర్పడే చట్టపరమైన ఇబ్బందులను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఓఏఓసీ కోశాధికారి సతీష్‌గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రామచంద్రయాదవ్‌పై దాడి దారుణం

ఉస్మానియా యూనివర్సిటీ: బీసీవై పార్టీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర యాదవ్‌పై పోలీసుల దాడికి ఓయూలో నిరసన తెలిపారు. బుధవారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట టీఎస్‌ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌ఎం శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఏపీలోని టీడీపీ ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం శ్రీకాంత్‌యాదవ్ మాట్లాడుతూ... టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులపై దాడులు పెరిగాయని అన్నారు. విజయవాడలో జరిగిన నిరుద్యోగుల నిరసనలో పాల్గొనందుకు పోలీసులు రాంచంద్రయాదవ్‌పై దాడి చేయడం దారుణమన్నారు. ఏపీ హైకోర్టు కేసును సుమోటగా తీసుకుని దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజుయాదవ్, సురేస్‌గౌడ్, భగత్ సింగ్, గణేష్ మాదిగ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

12 గంటలు.. 102పాటలు

తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో ప్రవీణ్‌కుమార్‌కు స్థానం



ప్రవీణ్‌కుమార్‌కు రికార్డు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న సినీగేయ రచయిత చంద్రబోస్

చిక్కడపల్లి: ప్రవీణ్‌కుమార్ మ్యూజికల్స్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు బాలసుబ్రహ్మణ్యం జయంతిని త్యాగరాయ గానసభలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 12గంటల పాటు నిర్విరామంగా నిర్వహించిన సినీసంగీత విభావరి అలరించింది. ప్రవీణ్ కుమార్ సహ గాయనీగాయకులతో కలిసి బాలు ఆలపించిన 102 గీతాలను శ్రావ్యంగా ఆలపించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సాధించారు. సినీగేయ రచయిత చంద్రబోస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రవీణ్‌కుమార్‌కు రికార్డు ధ్రువీకరణ పత్రాలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రికార్డుల ప్రతినిధులు బింగి నరేందర్‌గౌడ్, రవికుమార్, అశోక్‌కుమార్, ప్రముఖులు విజయలక్ష్మి, రామకృష్ణ, వరప్రసాద్, విజయరావు, జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

మట్టికుప్పలు.. మాకు తిప్పలు!

కుంచించుకుపోయిన కాచిగూడ చౌరస్తా నుంచి లింగంపల్లి చౌరస్తా

రోడ్డు, ఫుట్‌పాత్‌పై పేరుకుపోయిన మట్టికుప్పలు

అటు వాహనదారులు.. ఇటు పాదచారులకు తప్పని తిప్పలు



కాచిగూడ పెట్రోల్ పంపు వద్ద రోడ్డుపై మట్టికుప్పలు

అధికారుల నిర్లక్ష్యం.. ప్రజా ప్రతినిధుల అలసత్వం.. ప్రజల పాలిట శాపంగా మారింది. కాచిగూడ రైల్వే స్టేషన్ రోడ్డులో పెంట్రోల్ పంపు చౌరస్తా నుంచి లింగపల్లి చౌరస్తా వరకు రోడ్డుకి ఇరువైపుల వరద నీరు వెళ్లడానికి పైపులైన్ నిర్మాణ పనులను ఇటీవల చేపట్టారు. ఈ క్రమంలో మట్టిని మొత్తం రోడ్డు, ఫుట్‌పాత్‌లపై, అపార్ట్‌మెంట్ గేట్ల ముందు కుప్పలుగా వేశారు. దీంతో ఈ రోడ్డు కుంచించుకుపోయింది. పాదచారులు కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది. నెలల తరబడి మట్టికుప్పలు ఇలాగే ఉండటంతో తాము పడుతున్న బాధలు వర్ణణాతీతంగా ఉన్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై పేరుకుపోయిన మట్టికుప్పలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

– కాచిగూడ



అపార్ట్‌మెంట్ గేటు ఎదురుగా ఇలా..



వెంకటరమణ సినిమా థియేటర్ గేటు ముందు



స్టేషనరీ షాపు ఎదుట మట్టికుప్పలు.

42 శాతం పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

కాచిగూడ: స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లను 42శాతం పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ఉత్వర్వులు జారీ చేయాలని 14 బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచకపోతే గ్రామస్థాయి నుంచి బీసీలు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల అమలుకై రాజకీయ పార్టీలు, ప్రతి పక్షాలు బీసీలకు మద్దతుగా నిలవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

బీజేపీ బలోపేతానికి నూతన కమిటీ

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు నూతన కమిటీని ప్రకటించినట్లు డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్‌కుమార్ తెలిపారు. బుధవారం గాంధీనగర్ కార్పొరేటర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... బీజేపీని కోసం ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఉపాధ్యక్షులుగా ఐ.సురేష్‌రాజు, బి.శివకుమార్, జి.విజయలక్ష్మి, డి.కుమార్, ప్రధానకార్యదర్శులుగా ఎం.శ్రీనివాస్‌రావు, వడ్డపల్లి ఆనంద్‌రావు, నీరజ్ గైక్వాడ్, కార్యదర్శులుగా సీహెచ్.యాదగిరి, బి.లావణ్య, సంయుక్తరాణి, ఆనంద్‌కుమార్ ఎన్నియ్యారు.

దేవాలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి: ముషీరాబాద్ నియోజవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్ సబర్మతినగర్‌లో రేణుకాఎల్లమ్మ, నల్లపోచమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాల పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ పూజలో ఎమ్మెల్యే పాల్గొని విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని తిలకించారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. ఈ వేడుకలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు కె.నరసింగరావు, జీవై.గిరి, నర్సింగరావు, రాజు, చందు, సంతోష్, రాము, కుమార్, యాదగిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

ముషీరాబాద్: భోలక్‌పూర్‌లో అధ్వాన స్థితికి చేరుకున్న రోడ్లను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని కార్పొరేటర్ గౌస్ ఉద్దీన్ పేర్కొన్నారు. బుధవారం భోలక్‌పూర్‌లో రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. డివిజన్‌లోని బంగ్లాదేశ్ మార్కెట్, అంజుమన్ వీధి, రంగానగర్, బొంతబస్తీ ప్రాంతాలలో డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ పనులు పూర్తయ్యాయని అన్నారు. వెంటనే సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు షరీఫ్, దావుద్, జీహెచ్‌ఎంసీ అధికారులు పాల్గొన్నారు.



భోలక్‌పూర్‌లో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ గౌస్‌ఉద్దీన్

పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామిని సత్కరిస్తున్న సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్‌శ్యామ్

కాచిగూడ: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర బాలస్వామి ఐపీఎస్ ప్రజలకు సూచించారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డీసీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సమావేశంలో బర్కత్‌పుర ప్రాంతానికి చెందిన సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు డీసీపీని కలిసి పూలబోకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.నారాయణరెడ్డి, సయ్యద్ అబ్దుల్ కబీర్, సయ్యద్ ఖలీద్ షా, బసంతి కౌర్, సురేందర్ సింగ్, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: స్వాంతన చారిటబుల్ ట్రస్ట్, గద్దె రామోజీ ఫౌండేషన్, కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. నెహ్రూనగర్-బీ, లంబాడీ బస్తీ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం కిమ్స్ వైద్య సిబ్బంది 130 మందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ శిబిరంలో నెహ్రూనగర్ అధ్యక్షుడు కె.రమేష్, ఐద్యానగర అధ్యక్షురాలు పద్మ, నాయకులు వీరయ్య, సైదులు, శ్రీనివాసరావు, నరసింగరావు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న కిమ్స్ వైద్య సిబ్బంది

ఆపరేషన్ సిందూర్‌కు 'రికార్డ్స్' అంకితమివ్వడం హర్షణీయం



వరల్డ్ రికార్డు సాధించిన కరాటే సిస్టర్స్‌కు రివార్డు అందజేస్తున్న జాట్ రాష్ట్ర అధ్యక్షుడు బాలస్వామి

కాచిగూడ: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించి కాచిగూడలోని జీవీఆర్ కరాటే అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జి.అమృతరెడ్డి, జి.ఘణ సంతోషిణి రెడ్డి అక్కా చెల్లెళ్లు 6వ సారి వరల్డ్ రికార్డ్ సాధించారు. ఈ సందర్భంగా బుధవారం జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పగుడాకుల బాలస్వామి ఆధ్వర్యంలో అక్కా చెల్లెళ్లు ఇద్దరిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారికి అసోసియేషన్ తరపున నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు వరల్డ్ రికార్డ్స్‌ను అంకితమివ్వడం అభినందనీయమని అన్నారు. భారత సైనికుల సంక్షేమానికి ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు రావడం హర్షణీయమని అన్నారు. దేశ పౌరులైన ప్రతి ఒక్కరూ భారత ప్రభుత్వానికి, వీర జవానులందరికి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై ప్రత్యేక జీవో జారీ చేయాలి

కాచిగూడ: బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానంపై వెంటనే ప్రత్యేక జీవో జారీ చేయాలని టీపీఆర్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. బీసీ రిజర్వేషన్ల జీవో జారీ చేయకుండా ఎన్నికలకు ఎలా వెళ్తారని ఆయన ప్రశ్నించారు. జీవో జారీ చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చూస్తే బీసీలతో కలిసి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

కార్మికశాఖ ఉద్యోగులకు కమిషనర్లుగా పదోన్నతులు

చిక్కడపల్లి: కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో వివిధ స్థాయిలో పనిచేస్తున్న అధికారులను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి ఎం.దానకిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇద్దరికి డిప్యూటీ కమిషనర్లుగా పదోన్నతి కల్పించింది. వీరిలో మహబూబ్‌నగర్ సహాయ కమిషనర్‌గా పనిచేస్తున్న జి.బాలస్వామిని నల్గొండకు, కార్మికశాఖ కమిషనర్ కార్యాలయంలో ఏసీఎల్‌గా పనిచేస్తున్న కోలా ప్రసాద్‌ను కరీంనగర్ డీసీఎల్‌గా పదోన్నతి కల్పించి బదిలీ చేశారు. కార్మిక శాఖ బోర్డు కార్యాలయంలో ఏసీఏఎల్‌గా పనిచేస్తున్న వెంకట్‌రెడ్డిని అదనంగా మేడ్చల్ ఏసీఎల్‌గా అదనపు బాధ్యతలు అప్పగించగా, మౌలాలి ఎల్‌వోగా పనిచేస్తున్న సాయిసుమన్ హైదరాబాద్ నగర ఏసీఎల్-2గా బదిలీ చేసింది.

బీసీ సమస్యలపై మంత్రి మండలిలో చర్చించండి

ఉస్మానియా యూనివర్సిటీ: బీసీల సమస్యలు, రిజర్వేషన్లపై మంత్రి మండలిలో చర్చించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ప్రభుత్వానికి బుధవారం విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా బీసీలకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏటా బీసీ సబ్ ప్లాన్‌ను గతంలో ప్రకటించి ఇప్పుడు దాని ఊసే ఎత్తడం లేదని గుర్తు చేశారు. ఫీజు బకాయిలను విడుదల చేయాలన్నారు. ర్యాంకులతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఇవ్వాలన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

చిక్కడపల్లి: అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలోని రేణుకాఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం గోపూజ, గణపతి హోమం పుణ్యాహవాచనం, పంచగవ్యప్రాసన దీక్షాధారణ రుత్విక్ వరుణ యాగశాల ప్రవేశం వాస్తు క్షేత్రపాలన యోగిని నవగ్రహ సర్వతోభద్ర మంటప ఆవాహన అంకురార్పణ అఖండ దీపారాధన వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజలో గ్రంథాలయ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పొట్లూరి పద్మజ, గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బొల్లం మహేందర్‌రెడ్డి, అధికారులు వెంకటేశ్వర్ రెడ్డి, అవినాష్, వెంకటేష్‌యాదవ్, సుకేష్, సిబ్బంది పాల్గొన్నారు.



గోపూజ చేస్తున్న గ్రంథాలయ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి, ఉద్యోగులు

లలితానగర్‌లో జీహెచ్‌ఎంసీ స్పెషల్ డ్రైవ్



స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న జీహెచ్‌ఎంసీ అధికారులు, కార్మికులు

ముషీరాబాద్: వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని జీహెచ్‌ఎంసీ సర్కిల్-15 అధికారులు లలితానగర్‌లో సుమారు వంద మంది జీహెచ్‌ఎంసీ కార్మికులతో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఏఎంహెచ్‌వో ప్రవీణా, ఎస్‌ఎఫ్‌ఏలు చంద్రశేఖర్, నవీన్‌బాబు, గంగాధర్, శ్రీధర్‌రెడ్డి, హరికుమార్ తదితరులతో పాటు వంద మంది కార్మికులు కాలనీలో పేరుకుపోయిన మట్టి, ఇసుక, చెత్త కుప్పలు, విరిగిన చెట్ల కొమ్మలను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టామన్నారు. దీంతో వర్షపు నీరు నేరుగా నాలాల్లోకి వెళ్లడానికి ఈ స్పెషల్ డ్రైవ్ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

వేముల వెంకటేష్ మరణం బీసీలకు తీరనిలోటు

కాచిగూడ: వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ కుల సంఘాల నేత వేముల వెంకటేష్ మరణం బీసీలకు తీరని లోటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. వేముల వెంకటేష్ భౌతికకాయాన్ని బుధవారం బీసీ నేతలతో ఆయన సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. వెంకటేష్ మరణంతో బీసీలు పెద్దదిక్కును కోల్పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, భాగ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

బస్తీ దవాఖానాలో ఐహెచ్ క్యాంపెయిన్

ముషీరాబాద్: ముందస్తుగా వైద్య పరీక్షలు చేసుకోవడంతో వ్యాధులను సకాలంలో గుర్తించి నివారించవచ్చని ప్రభుత్వం ఎయిడ్స్ అండ్ లెప్రసీ కంట్రోల్ డిపార్టుమెంట్ అడిషనల్ డీఎంహెచ్‌వో డాక్టర్ సరస్వతీ సూచించారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్ బాకారం బస్తీ దవాఖానాలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ (ఐహెచ్) క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీబీ ముక్తభారత్ అభియాన్ స్క్రీనింగ్ కార్యక్రమంతో పాటు హెచ్‌ఐవీ, లెప్రసీకి సంబంధిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ... బస్తీ దవాఖానాలో ఒకేసారి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్, వైరల్ హెపటైటీస్, హెచ్‌ఐవీ, సీ-ప్లస్ లాంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలకు ఒకేసారి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డా. మనోజ్‌రెడ్డి, బాకారం బస్తీదవాఖానా వైద్యాధికారిని డా. వాసినీ, వైద్య సిబ్బంది పార్వతి, విజయ్‌కుమారి, టీబీ యూనిట్ ముషీరాబాద్ సూపర్‌వైజర్ శ్రీధర్ పాల్గొన్నారు.



వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలి

ఎన్‌పీఆర్‌డీ ప్రధాన కార్యదర్శి అడివయ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య అన్నారు. బుధవారం చిక్కడపల్లిలోని ఎన్‌పీఆర్‌డీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మోదీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన 11 ఏళ్లలో వికలాంగులను అన్ని రంగాలలో మోసం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల చట్టాల అమలు పర్యవేక్షణలో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. 2016 ఆర్‌పీడీ చట్టాలను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం మహిళ శిశు సంక్షేమ శాఖ నుంచి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని జీవోను విడుదల చేసిందని దానిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. హామీల అమలు కోసం దశలవారీగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీఆర్‌డీ అధ్యక్షుడు కె.వెంకట్, గౌరవ అధ్యక్షుడు వరమ్మ, కోశాధికారి ఆర్.వెంకటేష్, నాయకులు కాసప్ప, యశోదా, మధుబాబు, గంగాధర్, భాగ్యలక్ష్మి, ప్రియంక తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లిలోని ఎన్‌పీఆర్‌డీ కార్యాలయంలో మాట్లాడుతున్న అడివయ్య